జోహార్ పిడుగుల్లారా!!!

"జ్యోతి"

శ చీపోసి కట్టిన చీర, చంకలో గంప, ఒక చేతిలో సోదిబుర్ర కుడిపైట, ముక్కుకు బులాకీ, మొహాన అర్ధ రూపాయంత కుంకుమ బొట్టుతో

ఎరుకలసాని వేషంలో శశి స్టేజిమీద అడుగు పెట్టగానే మా ఉమెన్స్ కాలేజి డ్రామా హాలులో హర్షధ్వానాలు మిన్నుముట్టినయి అవి మా కాలేజి వార్షికోత్సవాలు 'పద్మావతీ పరిణయం' నాటకంలో గౌరీదేవి ఎరుకలసాని వేషంలో ధారుణీదేవికి, పద్మావతికి ఎరుక చెప్పే సీను అది

నాటకం రాసి లెక్చరరుగారి కిచ్చేటప్పుడే ఎరుకలసాని పాత్రకు శశి పేరు సూచించాను ఆమె ఒప్పుకున్నారు శశి చామనచాయ రంగు తీర్చైన కన్నుముక్కు, అమరినట్లుండే విగ్రహం, ఆ కళ్ళలోని కళ, ఆ పాత్రకు శశి చక్కగా ఉంటుందని భావించే తనను దృష్టిలో పెట్టుకునే ఆ పాత్ర పలికిన ప్రతి మాటా రాశాను

ఇదే తొలి అనుభవమైనా తొణుకు బెణుకూ లేకుండా అడుగు పెట్టింది స్టేజిమీదకు పాత్రలో లీనమయి అద్భుతంగా నటిస్తుంటే అల్లరిపిల్ల శశేనా ఇది అనిపించింది కాని తను దైవ ప్రార్థన మొదలు పెట్టగానే మాత్రం నా గుండెల్లో ఆటం బాంబు ప్రేల్చినంత షనవడం మాత్రం నిజం! ఎందుకంటే—"వ్రాసి ఇచ్చిన తల్లే కమలమ్మతల్లే ప్రాంప్టింగందడం లేదు నేనేమిసేతో "అని "నన్నెంచుకున్నందుకు నీ పరువు తీస్తానుండు" అంటుండేది రిహార్సల్సులో అన్నా అనే రకమే అదురూ బెదురూ లేని ఘటం అనుకొన్నాను కానీ—దాని పుణ్యమా అని అలాంటిదేమీ చెయ్యలేదు.

తల్లి దండ్రు లెవరో తెలియదు ఆస్తిపాస్తులా అసల్లేవు దారినపొయ్యే దానయ్య ఎంతటి నవమన్మథాకారుడైతేమాత్రం కూతుర్నివ్వడానికి మన సొప్పుతుందా? సంశయాకుల చిత్త ధారుణీదేవి, ప్రియా విరహ పరితప్త పద్మావతి ఇద్దరినీ ఏక కాలంలో మెప్పించాలి. డ్రామా జయం అంతా

ఈ పాత్రమీదనే ఆధారపడి ఉంది ధారుణీదేవి యెడల అణకువ, వినయమూ, పద్మావతియందు స్నేహాభిమానాలు కనబరుస్తూ పాత్రకు ప్రాణం పోసింది శశి ధారుణీదేవి సంశయాలు తొలగించి పద్మావతికి ఊరట కలిగిస్తూంది శ్రీనివాసుని ఓ ఇంటివాడ్ని చెయ్యాలన్న ముక్కోటి దేవతల

సత్సంకల్పానికి ఈ విధంగా కార్యరూప మిచ్చిన ఎరుకల సానిగా శశి చూపిన హావ భావాలు, నటనా చాతురీ అటు పెద్దల ఆశీస్సులను ఇటు ప్రేక్షకుల మన్ననలు చూరగొన్నాయి

శశి ప్రథమ బహుమతిని అందుకుంటున్నప్పుడు కరతాళ ధ్వనులతో హాలు ఐదు నిముషాలవరకు మారుమ్రోగింది 'మృదు మధురమైన శైలిలో పేరొందిన పౌరాణిక గాథను హృదయ రంజకంగా నాటక రూపంలో అందించిన కుమారి కమలకు, అ'గానే నా కాళ్ళూ చేతులూ వణికినయి. నాకు చచ్చేటంత సభాపిరికి ...బహుమతి నందుకుని నాటకం విజయవంతం కావడానికి తోడ్పడిన పాత్రధారులకు, ముఖ్యంగా రసవత్తరమైన ఘట్టంలో రక్తి గట్టించే విధంగా నటించిన శశికళకు, కంపిత స్వరంతో ఎలాగో కృతజ్ఞతలు తెల్పుకుని బయట పడ్డాను ఇవ్వాళ అరుణ వచ్చుంటే ఎంత బాగుండేది?.......ఎందుకు రాలేదో తను అనుకున్నాను.

*　　　*　　　*

సాయంత్రంపూట అమ్మకు కూర తరిగి పెడుతున్నాను అమ్మకు నా పని నచ్చనే నచ్చదు. "అదేం తరగడమే? రామ! రామ!" అని అమ్మ విసుక్కుంటోంది అసలు ఆవిడకు ఆడపిల్లల చదువులంటేనే గిట్టదు స్కూలుఫైనలు కాగానే నన్నో ఏడు చదువు మాన్పించేసింది. కానీ నా పోరు పడలేక (మన్లోమాట—మరెక్కడా అనకండేం!) తనకు నచ్చి, నన్ను మెచ్చిన సంబంధం దొరక్క కాలేజిలో చేర్పించింది ఏ మాట అంటే ఏం కోపంవచ్చి 'రేపటినుండి నీకు కాలేజిలేదు గడ్డలూలేదు!' అంటుందోనని గుండెలు పీచు పీచుమంటుంటయి.

ఇంతలో "కమలా! ..." అంటూ వచ్చింది శశి

"ఆ! ఈ తరిగింది చాలుగాని, ఆ అమ్మాయొచ్చింది వెళ్ళు" అంటూ కత్తిపీట లాక్కుంది అమ్మ. "బతికాం" అనుకొని పాకశాలనుంచి బయట పడ్డాను.

"అరుణ హిస్టరీ నోట్స్ ఇస్తానంది వెళ్ళొద్దాం రావే" అంది శశి

"నేనూ వెళ్ళాలనుకొంటున్నాను విన్న కూడ ఎందుకో కాలేజికి రాలేదు తను పోదాం పద" అంటూ, "ఇప్పుడే వస్తామని" అమ్మతో చెప్పి బయలు దేరాం.

శశికళ పెద్ద "బిజినెస్ మాన్" కూతురే అయినా మంచి పిల్ల. అందరితోనూ కలుపుగోలుగా ఉంటుంది. మేమిద్దరం అరుణా వాళ్ళింటికి వెళ్ళేసరికి తను వాళ్ళ ఇంటిముందు తోటలో కూచుని చదువుకుంటోంది. వాళ్ళ నాన్నగారు ఆ వూర్లో పేరు పొందిన డాక్టరు. తను మమ్మల్ని చూడలేదు. శశి నాకు సైగచేసి మెల్లిగా అడుగులో అడుగేసుకుంటూ వెళ్ళి కళ్ళు మూసేసింది. అరుణ ఉలిక్కిపడి చేతులు తడుముతూ, "అబ్బ! కమలా! వదలవే నీకు పుణ్యముంటుంది" అన్నది.

శశి చేతులు తీసేసి, "నన్ను మర్చిపోయినందుకు బహుమతి" అంటూ మొట్టికాయవేసి పక్కనే కూచుంది సిమెంటు అరుగుమీద. నేనూ పక్కనే కూచున్నాను

"అరుణాదేవిగారూ ఒక్కక్షణం ఈ పుస్తకం మూసెయ్యండి. కావాలంటే రిజిస్ట్రారుగారికి 'యూనివర్శిటీ ఫస్టు మా కెవ్వరికీ వద్దు. మా అరుణ కివ్వవలసిందని' రికమెండ్ చేస్తాలే" అంటూ పుస్తకం లాగేసింది శశి

"అరూ! చక్కటి సాయంత్రంగదా! ప్రకృతి పుస్తకంలోని ఈ అందమైన పటం చూడకుండా ఆ పుస్తకం ఏమిటే? సంధ్యారాగంలో ఈ తోటలో చెట్లు చూడు బంగారు కోనేటి నీటిలో స్నానం చేస్తున్నట్లు మిల మిలా ఎలా మెరుస్తున్నయ్యో!.."

"ఫోర్టీన్ కారెట్స్ కోనేరా? లేక ట్వంటీ టు కారెట్స్?......." శశి సందేహం!

"పుస్తకం తెరిచానేగానీ—మనసిక్కడ లేదే...." మా మాటలు వినిపించుకోనట్లే అంది అరుణ. తన ముఖం ఎందుకోగాని ముకుళించిన కమలంలా ఉంది.

"కొంపదీసి అటు లడక్ వైపు వెళ్ళిందేమిటి?" నేను నవ్వుతూ అన్నాను. వాళ్ళ బావ రాజుకు మిలిటరీలో ఉద్యోగం. లడక్‌లో ఉంటున్నాడు ప్రస్తుతం.

"ఛా! అదేంకాదు..... లక్ష్మికి పెళ్ళిట!....." అంది చాలా మెల్లిగా.

"సరిపోయింది! కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఇందుకా 'పుట్టి' మునిగినట్టు మొహం పెట్టుక్కూర్చున్నావ్!......

"తనకంటే ముందు అయిపోతోందని దిగులు కాబోలు!......" శశి వ్యాఖ్య.

"ఎవరికిచ్చి అనుకుంటున్నావ్?" అరుణ చాలా సౌమ్యంగా అడిగేసరికి కథ అడ్డం తిరగలేదు కదా అనే అనుమానం వేసింది నాకు. లేకుంటే ఇంతేసి మాట లన్నందుకు మా ఇద్దరిచేత అధమం చెరి పది గుంజిళ్ళు అయినా తీయించి ఉండేది. అనుకుంటూ, "మా బాబాయి కొడుకు గోపీ కిస్తారని అంటుండే దానివిగా......" అన్నాను

"కాదు. వాళ్ళ మేనత్త కొడుకు సుందరానికిచ్చిట!......" అరూ బరువుగా నిట్టూర్చింది.

"ఆ!!!......" అన్నాను. ఒక్కమాటు గుండెల మీద బరువు పెట్టినట్లయింది లక్ష్మి మా క్లాస్ మేట్. హైస్కూల్లో. అరుణకు మేనత్త కూతురు మేమందరం ప్రాణస్నేహితులం. లక్ష్మి చిన్నప్పుడే తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్న అభాగిని. వాళ్ళ బామ్మ పెంచి పెద్ద చేసింది. వాళ్ళ సుందరం బావను కూడ నేను చూశాను. చిన్నప్పుడే తండ్రి పోయినందున ఒక్కడే సంతానం కావడంచేత వాళ్ళమ్మ గారాబం చేసింది. చదువు సంధ్య వంట బట్టలేదు. వాళ్ళమ్మ మహా గయ్యాళి. ఆ తల్లీ కొడుకుల్ని చూస్తే నాకు చిలక మర్తివారి 'గణపతి' 'సింగమ్మ' జ్ఞాపకం వస్తారు. అదీకాక—లక్ష్మి వాళ్ళ మేనమామ కొడుకు గోపీమీదనే మనసు నిల్పుకుంది. వాళ్ళ ప్రేమను గురించి వాళ్ళ బామ్మ గారి చెవిదాకా పోకపోయినా మా మిత్రబృంద మంతా ఎరుగుదుము.

నాకు తెలియకుండానే దీర్ఘవిశ్వాసం వచ్చేసింది. "అయితే లక్ష్మి ఏమంటోంది?....." అని అడిగాను.

"నా శవానికి కట్టేస్తుందిలే బామ్మ తాళి బొట్టూ అంటోంది."

హరి! హరి! అది సహజంగా నోరు జారదు. నిండుకుండలాంటి మనిషి. నాకు భయం వేసింది. "పోనీ ఈ విషయమంతా వాళ్ళ బామ్మకు చెప్తే సరి. తల్లీ తండ్రీ తనే అయి పెంచిందికదా. కాదంటుందా?......."ఆశారేఖలు కల్పించుకొంటూ అన్నాను.

"లాభంలేదు" తల అడ్డంగా తిప్పుతూ "ఆవిడ గుణం ఎరగందా?... " అన్నది అరూ.

"లక్ష్మంటే ఆవిడకు పంచప్రాణాలు. చెప్పే తీరులో ఆవిడకు నచ్చచెబితే దాని ఇష్టాన్ని ఆవిడ ఎప్పుడూ కాదనదు." నా వూహను సమర్థించుకుంటూ అన్నాను.

"నేను చెప్పిన వాడ్ని ఎట్లా చేసుకోకుండా పోతుందో చూస్తానంటూ దాన్ని ఏ స్తంభానికో కట్టేసినా కట్టేస్తుంది. లేనిపోని అగచాట్లు దానికల్పించడం" అరుణ పెదవి విరిచింది.

"పెద్ద చిక్కే వచ్చిందే?......" అని ఆలోచిస్తున్నాను నేను.

"ముందు అన్నయ్య ముఖం చూడలేక పోతున్నానే. నోరిప్పి ఏమీ అనకపోయినా వాడి దంతా స్వయంపాకం. పిచ్చి రూపుగా తయారయా డనుకో" అరుణ కళ్ళు వర్షిస్తున్నాయి. రుద్ధమైన కంఠంతో అంటుంటే నా కళ్ళూ చెమర్చినయి. కళ్ళొత్తుకుంటున్న మమ్మల్ని చూచి శశి నవ్వింది.

"మేము బాధ పడ్తుంటే నీకు నవ్వుగాఉందా" అరుణ బాధగా అంది.

"ఏడిస్తే బాధలు పొయ్యేటట్లయితే ఎడా తెరిపీ లేకుండా ఏడు రోజులు ఏడ్చి పెట్టగలను"

"ఆడదాన్ని అంతకంటే ఏం చెయ్యగలను. సానుభూతి చూపగలను" అరూ నిస్సహాయంగాచూస్తూ అన్నది.

"ఇన్సల్ట్! సానుభూతేం ఖర్మ! సహాయమే చేస్తాం! పత్రికల్లో వారానికో కథ చదవటల్లా? ప్రేమాయణంలో ఫ్రెండ్స్ సలహాలు, సహాయాలు గురించి. అన్ని రంగాల్లోనూ పురుషులతోబాటు ముందడుగు వేసిన యువతీ లోకం ఇందు వెనకబడ్డమా?.... .అరూ! నీకేందుకే ఇంతమంది ఫ్రెండ్స్ మున్నాం. లక్ష్మి గోపీల పెళ్ళి జరిపించాల్సిందేనేమనం" ఆవేశంగా దృఢ ప్రతిజ్ఞ చేశాను.

అరుణ కళ్ళల్లో విద్యుత్తు వెలిగింది. ఆశగా చూస్తూ, "ఆలోచనల మెదడు మళ్లే ప్లాను వెయ్యాలి" అంది నా చేతులు పట్టుకుని ప్రబతిమాలుతూ.

'ఆలోచనల మెదడు' 'వూహాగాయని', 'పిచ్చిపిల్ల' లాంటి ఎన్నో పేర్లు నాకు కాలేజీలో. మా ఫ్రెండ్స్ కమలా సహస్ర నామావళి అంటుంటారు. ప్రతిజ్ఞ ఐతే చేశానుగాని ఇడియా మాత్రం ఓ పట్టాన రాలేదు. చివరికి "ఆ సుందరంగారికి మనమో ఆకాశ రామన్న లేఖ వ్రాస్తే?......" అడిగాను అరుణకి.

"సరిపోయిందే! రామాయణమంతా విని రాముడికి సీతేం కావాలన్నట్టు. అతడికి ఆమాత్రం ఆలోచన, స్వతంత్ర ఉంటే ఇంకేం? అతడు అమ్మకు చూపడం, ఆవిడ ఆగ్నేయాస్త్రం వదిలితే ఇక్కడ బామ్మగారు అగ్గి అవడం, అందులో మన లక్ష్మి బుగ్గి అవడం!... ." అరూ ముఖంలో మళ్ళీ నిరాశ ప్రతిఫలించింది.

"ఈ సంగతంతా వ్రాసి ఈ సంబంధానికి ఒప్పుకోకపోతే 'బ్లాక్ మెయిల్' చేస్తామని బామ్మగార్నే బెదిరిస్తే?. ."

"ఈ ఉడుతూపులకు బెదిరే ఘటం కాదోయ్ ఆవిడ! ఆవిడ శీలం వర్ణించమంటే—తన మాటకు ఎదురు చెబితే సహించలేదు. మాట పట్టింపులూ, పట్టుదలాకూ తప్ప ఆవిడ దృష్టిలో మనసులకూ

మమతలకో విలువేలేదు మా అత్తయ్య పెళ్ళిలో ఏదో మాటా మాటా వచ్చిందిట కోడల్ని పుట్టింటి గడప తొక్క నివ్వలేదు గదా చివరికి మా అత్తయ్య పోయినప్పుడు మా వాళ్ళు పసుపు కుంకుమ పట్టుకెళ్ళినా పలుకరించిన పాపాన పోలేదుట ఈమధ్య లక్ష్మి పెద్దదయ్యాక ఈమాత్రం రాక పోకలు ఇక మూఢనమ్మకాలు ఆచారాలు అంటావ్ కోడళ్ళు లక్ష్మిని నిండు నెలలు కడుపుతో

"హోరి పిడుగుల్లారా!!!

ఉన్నప్పుడు వాళ్ళ నాన్న పెద్ద త్రాచును చంపాడట అదెక్కడ పాపం చుట్టుకుంటుందోనని పెద్ద శాంతి చేయించి మనుమరాలికి నాగలక్ష్మి అని పెట్టుకుందిట మా వాళ్ళు ఆవిడ ఈ నమ్మకాలూ అవీ చెప్పుకుని నవ్వుకుంటుంటారు ' అని చెప్పుకుపోతోంది అరుణ

మెరుపులా తట్టింది ప్లాను గబుక్కున తన చెవిలో చెప్పాను రహస్యంగా అరుణా ఎగిరి గంతేసి శశీ నువ్వు నాకో సహాయం చెయ్యాలే ' అంది దాని భుజం పట్టుకుని

'పరోపకారార్థ మిదం శరీరం'' త్యాగధనునిలా పోజు ఎట్టి కూచున్న శశి చెవిలో ఈ సంగతి చెప్పగానే హా రామ్! మూర్ఖ! ఏదీ సోడా? మంచినీళ్ళు '' అంటూ వెనక్కు వాలింది.

సొగసుగా
కనపడండి...
'హేజలైన్'
సౌందర్య
సాధనలలో
మీ ముఖమును
కలకలలాడేలా
చేసుకోండి

స్నో ★ కోల్డ్ క్రీమ్ ★ టాల్కం

సువాసనగల పై సౌందర్య సాధనలలో ప్రతి ఒక్కటీ మీ ముఖమునకు ప్రత్యేకమైన అందమును కలిగిస్తాయి

* 'హేజలైన్ స్నో —మీ ముఖమునకు రక్షణనిచ్చి దానికి శోభను చేకూరుస్తుంది
* 'హేజలైన్' కోల్డ్ క్రీమ్ మీ ముఖ చర్మమును బాగుగా శుభ్ర పరచి దానిని మృదువుగా ఉండేలా ఉంచుతుంది మీ ముఖము నవనవలాడుతూ యవ్వనవంతముగా కనపడుతుంది
* 'హేజలైన్ టాల్కం సువాసనగల మృదువైన పౌడరు దానిని జల్లుకొంటే మీరు ఆహా ఎంత చల్లదనము అబ్బా ఏమి తాజాదనము అరె ఎంత సువాసన అంటారు!



బర్రోస్ వెల్ కం తయారీలు

BWY 10 TEL

"ఇందాక అన్నది ఉత్త గొప్పకే! " లేవ దీ౦ ఎ౦పు౦ుగా కూచోబెట్టాను

"ఇదుగో మీకంతగా నన్ను చంపెయ్యాల్నుంటే ఈ బి ఎ అయిపోయాక చంపండి అప్పుడు ఫలానా సాహస కార్యంలో శశి బి. ఏ గారు మర ణించారని వార్తలలో వెయించవచ్చు. అంతేగాని— పక్కన డిగ్రీ లేకుండా నేను చావనమ్మా" శశి మూతి ముడుచుకుంది.

"పోన్లే 'కుమారి శశికళ సెకండ్ బి. ఎ. మర ణించారని తెలుపుటకు విచారిస్తున్నాం' అంటూ ఓ సంతాప గీతంతో సహా 'రేడియో సిలన్'లో చెప్పిస్తాంలే" అన్నాను నవ్వుతూ.

"నువ్వు నూరు చెప్పు. లక్ష చెప్పు. నాకు బామ్మగారంటే డిటెక్టివ్ నవలంత భయం!"

"ఆవిడకూ వాటికీ ఏం పోలికే....."

"డిటెక్టివ్ నవలలు చదివితే రాత్రి కల్లోకి శవాలు, రక్తపు మడుగులూ వచ్చినట్టు బామ్మ గార్ని చూస్తే పెద్ద పులులు, సింహాలు కల్లో కొస్తాయి. ఆవిడ, లక్ష్మి ఎక్కడికో వెళ్తుండగా ఓ మాటు చూశాన్లే "

"మహారాణిని ఆపదనుండి కాపాడడానికి తిమ్మన కవి పెద్ద ప్రబంధం రాశొట్ట కష్టపడి! ఆపదలో అడ్డుపడగలినప్పుడే కళకు సార్థకత నువ్విలా భయపడుతున్నావంటే అది నీలోని కళకే అవమానం! కళా సరస్వతికే తీరని తలవంపులు! " ఆవేశంగా చిన్న ఉపన్యాసం దంచేసేసరికి "సరే కానిండు" అంది పెద్ద పోజులో శశి

"ఇది చాలా రహస్యంగా మనలో మనం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి బయటికి పొక్కగూడదు సుమా! గోడలకు చెవులుంటాయి" అన్నాను శశితో

"గోడలకు చెవుల మాట దేము డెరుగుకానీ— నీ బీరువాలో కాగితాలకు మాత్రం కళ్ళుంటయి కథల్లోకి ఎక్కించకు తల్లీ!" నవ్వుతూ శశి అన్నది

"అన్నట్టు మీ అన్నయ్య ఏదో ఎమెచ్యూర్ డ్రమెటిక్ ఎసోసియేషన్ సెక్రటరీ అన్నట్టు న్నావు ఎప్పుడో? " ఆలోచిస్తూ అడిగాను

"అవున"ని తలూపింది శశి

"మూడు కావస్తున్నదే" అనుకుంటూ గబగబా బయల్దేర బోతున్నాను ఇంతలో "ఎక్కడికే?" దొడ్లోంచి అమ్మ కేక విని "భగవాన్! ఆదిలోనే హంసపాదా!"అనుకుంటూ అరుణ అనబోయి "లక్ష్మి వాళ్ళింటికి" అనేశాను చటుక్కున. వెధవది అబద్ధం అవసరానికి హాతం వేస్తుంది!

"ఇంత ఎండలో అంత దూరం ఎందుకే?" అంటున్న అమ్మకి "లక్ష్మి ఎందుకో రమ్మని కబురు చేసిందమ్మా. ఎండ ఉండగావెళ్తే చీకటి పడేలోగా వచ్చెయ్యొచ్చుగా" అని కారణం చెప్పుకున్నాను. ఎక్కడవిందో మా పాము చెవుల తల్లి "అమ్మా! నేనూ వెళ్తానే అక్కయ్యతో బాటు" అంది. నాకు ఒళ్ళుమండి "ఆ నువ్వేం అక్కర్లేదులే" అన్నాను. "ఒద్దుట ఒద్దు! పెళ్ళి గానిపిల్ల ఒంటరిగా తిరుగుతుంటే నలుగురూ నా నోట్లో ఉమ్మేసారు నీకేం?......రాధా! నేరే పరికిణీ కట్టుకు వెళ్ళమ్మా" అంటూ అమ్మ ఆర్డరు జాగీ చేసింది. ఎలాగూ విఘ్నం జరి గింది గదా అని లోపలికి వెళ్ళి కాళ్ళు కడుక్కుని

47 వ పేజీ చూడండి

అమ్మమ్మమ్మమ్మమ్మాహ్

అతని గిలగిల్లాడే నొప్పులను తొలిగించి కిలకిల్లాడించునది. వుడ్‌వార్డ్స్ 'గ్రైప్ వాటర్'! నూరేళ్ళ నుంచి. శిశువులు (లక్షలాది) వాయువు, కడుపుబ్బరం, పళ్ళు చేయునప్పుడు కలిగే జబ్బులనుండి వరప్రసాదంవంటి నివారణ పొందియున్నారు. వుడ్‌వార్డ్స్ ఒక్కటే సమకూర్చగల నివారణ తర తరాల నుండియు తల్లులు తప్పుదారి త్రొక్కరు!

వుడ్‌వార్డ్స
'గ్రైప్ వాటర్'

ప్రపంచమంతటా
100 ఏళ్ళ నుంచి
వాడబడుచున్నది

అధికారయుత ఏజెంట్లు: హెర్బర్ట్స్ సన్స్ లిమిటెడ్., బొంబాయి. కలకత్తా మరియు లక్నో ● టి.టి. క్రిష్ణమాచారి అండ్ కొ., మద్రాస్ ● ఎమ్.జి. షహాని అండ్ కొ., (ఢిల్లీ) ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ.

Aiyars AT. 357-TL

పక్క వాద్యంతో పాట పాడుతాడు. నేను మీ చుట్టా లందరినీ చూసివస్తాను నువ్వు మా చుట్టాలందరినీ చూసి వస్తావు మీ పెదనాన్న దగ్గర నాట్యంచేస్తూ ఆయనకి ఒక పాత్ర కానుకగా ఇస్తాను. నన్ను ఏడిపించటానికని ఒయన దానిలో ఒక పెసో మాత్రం వేస్తాడు తర్వాత నా నాట్య నైపుణ్యం చూసి ఉన్న డబ్బంతా అందులో కుమ్మరిస్తాడు. జేబులన్నీ ఖాళీ అని చూపిస్తాడు. నా కృతజ్ఞత చూపేందుకు నా 'కప్పు' లోనుంచి 'వైన్' తాగనిస్తాను. నా పెదవులకి కూడా కప్పు ఆనిస్తాను కాని తాగకుండా పెదవులు మాత్రం తడి చేస్తాను

కాని నువ్వో! పిచ్చి పెళ్లికొడుకువి, పెదవి తడుపుకుని వూరుకోకుండా కొన్ని గుక్కలు తాగుతావు దానితో నీ ధోరణి మారిపోతుంది గట్టిగా మాట్లాడుతూ ఎగిరెగిరిపడుతూ ఉంటావు. మా చుట్టా లందరికీ నువ్వంటే ఇష్టం! నీ తట్ట నిండా డబ్బే!

అందరిముందూ నాట్యం చేశాము ఇద్దరి పాత్రల ధనమూ లెక్కపెడతాము, ఎవరిదాంట్లో ఎక్కువో, అని నీవంతు డబ్బంతా మూటగట్టి నాకు ఇస్తావు ఇది నీ ఆర్జనలో మొదటి వాయిదా! ఫిలిపినో గృహంలో డబ్బుమీద అధికారం అంతా భార్యదే

అందరూ ఆహారంతో, మద్యంతో నిండి నవ్వుతూ, కథలు చెపుతున్నారు. చివరికి 'పార్టీ' అయిపోతుంది ఎంత చిందర వందర! నీ మోహం ఎర్రబడి చెమటలు కక్కుతుంది. గలహన్ తాగి నీ మెదడు పనిచెయ్యడంలేదు. మెట్లు ఎక్కించి తడి తువ్వాలుతో నీ ముఖం కడిగి టీ చేసి ఇస్తాను. టీలో తాగుడుకి విరుగుడు ధాన్యం కొన్ని వేస్తాను

నా పెళ్లి బట్టలు విప్పి పాతవి తొడుక్కుంటాను కిరసనాయిలు దీపం వత్తి పెద్దది చేస్తాను. —అప్పటికే బాగా చీకటిగా ఉంది. మీవారందరూ కింద బావిదగ్గర అంట్లు తోముతున్నారు నేను గదిలో పళ్లేలు తీసి కడగటం మొదలుపెట్టాను. ఇంటి కోడలు బద్ధకస్తురాలనే అపవాదు రాకూడదు కదా! నువ్వో —పెళ్లికొడుకువి, వెదురు మంచంమీద ఉన్నావు. నా ఆస్తివి, నా సంతోషానికి విశ్రాంతికి, శాంతికి, మాధుర్యానికి మూలకారణానివి .... కాని, మన పెళ్లినాటి రాత్రి తాగి పడిపోయి నిద్రలో మునిగి ఉన్నావు! ★

"హారి పిడుగుల్లారా!!!

17 వ పేజీ తరువాయి

మంచి నీళ్ళు త్రాగొచ్చేసరికి మా రాధ కూడ వచ్చేసింది.

ఇద్దరం బయల్దేరి పంచలో కొచ్చాం ఆ గేటు దగ్గర చెట్టు చాటుగా పొంచి ఉంది ఏమిటబ్బా? .... హత విధి! ఇది కూడానా? .. .. నా కాళ్ళు చల్ల బడ్డాయి! కానీ— పరికించి చూద్దునుగదా అది పిల్లికాదు! కాగితం! "నిర్విఘ్నం కురుమేదేవ సర్వ కార్యేషు సర్వదా" గణపతిని ధ్యానం చేసుకున్నాను. జరగవల్సిన కార్యక్రమం తల్చుకుంటే గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయి బాబోయ్! పెద్ద పులితో దాగుడు మూతలు! .... వెళ్లి రిక్షా పిలవడానికి వెళ్ళేసరికి ఎక్కడలేని! భయం వేసింది మనసు ముందుకు లాగుతుంటే కాళ్ళు వెనక్కు గుంజుతున్నాయి ఎందు కొచ్చిన బాధ! వూరుకుంటేసరి అనుకొని అడుగు వెనక్కు వెయ్యబొయ్యాను. 'దేవదాసు', 'లైలామజ్నూ' లాంటి ప్రసిద్ధ ప్రేమాయణ గాథలన్నీ కళ్ళ ముందు తిష్ఠ వేసేసరికి నా పిరికితనాన్ని తిట్టుక్కుంటూ, చెదిరిపోయిన ధైర్యాన్ని కూడగట్టుకుని రిక్షా ఎక్కాను.

ఇల్లు దగ్గరవుతున్నకొద్దీ గుండె కొట్టుకునే వేగం హెచ్చుతోంది. అంతకూ నా ఎరికలోవున్న దేముళ్లందరనూ పేరు పేరునా పిల్చి మొక్కుకున్నాను చెప్పొద్దూ ఆ క్షణాన నాకు లక్ష్మి మీదనే కోపం వచ్చింది! అవతల కొండల్లే అంత పెద్ద బామ్మగారు ఉంటే ఆవిడను అడగకుండా ఇది గోపిని మరీ అంత ఇదిగా ప్రేమించెయ్యటమేంటి? వేరే సంబంధంచేస్తే చస్తానని బెదిరింపు! లక్ష్మి కళ్ళబడితేనా పచ్చడి చేసేద్దును ఆలోచనల్లోనే వచ్చేసింది ఇల్లు లయినా ఈ రిక్షా వాళ్ళు గూడ ఇంతే! రైలుకు వేళవుతోందంటే రాజహంసల్లా పోనిస్తారు రిక్షాని ఇలాంటప్పుడు కొంపలంటుకు పోతున్నట్లు పరుగులు! రిక్షా దిగుతుంటే నా ముఖం చూడాలి జీరో వాట్ బల్బు ఎక్కువ కాంతివంతంగా ఉంటుంది! నిలువెల్లా వణుకు, చెమటలు చలి జ్వరం పేషెంటులా ఉన్నానంటే నమ్మండి

తలుపుతడ్తూ "బామ్మగారూ!" అనబోయి మళ్ళీ సర్దుకుని, "లక్ష్మీ! . " అని పిల్చాను "ఎవరూ? ... ." అంటూ వచ్చి తలుపు తీసిన బామ్మగారు నన్ను చూసి "అయ్యో పిచ్చితల్లీ! రిక్షాలో వచ్చినా వడదెబ్బ కొట్టింది. ఇట్టా కూచో ఇప్పుడే ఓ చుక్క మజ్జిగిస్తా"నంటూ వెళ్ళింది. బామ్మగా రిచ్చిన చిక్కటి మజ్జిగ గ్లాసు త్రాగాక ప్రాణం కొంచెం తేరుకుని "లక్ష్మి ఏది బామ్మగారూ!" అన్నాను చాలా నీరసంగా.

"లక్ష్మి లేదమ్మా అరుణవచ్చి పిల్చు కెళ్ళింది ఈపాటికి వచ్చేస్తుండాలి. ఒక్క నిముషం కూచో" అంటూ చాప వెయ్యబోతున్న బామ్మగారితో "లోపల ఉక్కగా ఉందండీ. అలా పంచలో కూచుందాం పదండి" అంటూ పంచలో కొచ్చి కూర్చున్నాను బామ్మగారు కూడ చేటలో బియ్యం పోసుకువచ్చి కూచుంది. నేనూ సాయం చేస్తున్నాను. ఇంతలో "అక్కయ్యా! మొల్ల పూలే! " వాకిట్లో మొల్ల పందిరి చూపిస్తూ అంది నేను కళ్ళతోనే కసురుతుండగా బామ్మగారు ఎప్పుడు పసి కట్టిందో "వెళ్ళి కోసుకోమ్మా" అని చెల్లికి చెప్పి "ఆడపిల్లలకు పూలమీద ఆశ ఉండదా? .. ." అంటూ నన్ను మందలించింది. బామ్మగారు మంచి 'మూడ్' లోనే ఉంది శుభ సూచకమే అనుకున్నాను

బామ్మగారు బియ్యం ఏరుతూనే "మా లక్ష్మికి పెళ్ళే అమ్మాయి" అంది

ఒక్కమాటు గుండె గతుక్కుమన్నా కనబడనీకుండా నవ్వుతూ "ఓహో! ఎప్పుడండీ! ..." అన్నాను ఫర్వాలేదు నాకూ నటించడం వచ్చునని సంతృప్తి పడుతూ.

"ఇంకా ముహూర్తాలు పెట్టుకోలేదుగానీ— తొందర్లోనే . ..."

"ఏ వూరిస్తున్నారు? . .." ఎరగనట్టే అడిగాను

"వాళ్ళ మేనత్త కొడుక్కేనమ్మా. తెనాలి దగ్గరే " బామ్మగారు వాళ్ళ ఆస్తి తాలూకూ వివరాలు అవీ చెప్పుకు పోతోంది తలొంచుకుని నా కళ్ళు మాత్రం గేటు మీదనే ఉన్నాయి అర గంట గడిచింది

ఇంతలో మెల్లిగా గేటు తెరుచుకుని లోపల కొచ్చిందో సోదమ్మి. "సోది సెప్పించుకుంటా రమ్మా?" అంటూ. బామ్మగారు ఉలిక్కిపడి తలెత్తి, "ఇప్పుడేం వద్దు వెళ్ళమ్మా" అంది.

"గాలుందా, దెయ్యముందా, దోసముందా. .. ఉన్నదున్నట్లు, లేంది లేనట్టు సెబుతా. జరిగేది జరగబోయేది అద్దంలో సూసినట్టు సెబుతా తల్లీ" అంటూ గంప దించుకు మెట్లమీద కూచుంటూ చెప్పుకుపోతోంది సోదిమనిషి.

"నీకేకదూ చెప్పడం? వెళ్ళు వెళ్ళు" బామ్మగారు ఉరిమి చూసింది. లావుపాటి కళ్ళద్దాలలో నుండి బామ్మగారి కళ్ళు ప్రత్తి కాయల్లా కన్పించాయి. అయినా—ఆ కళ్ళను ఖాతరు చెయ్యకుండానే "ధరమ తల్లివి. ఈడనే గంప దించినా సేతిమీదుగా బోణీ సెయితల్లి పేరు సెప్పుకుంటా. గుప్పెడు బియ్యం. అంత పచ్చడెట్టినా సాలు తల్లి .. గుప్పెడు బియ్యం మేగా?....." కూచున్న చోటునుంచి కదలకుండా చెప్పుకుపోతుంది

"ఏయ్ అమ్మీ! బియ్యానికి మోహం చూసు కొంటామనుకున్నావా? ఏంటా మాటలు?..... అంటూ దాన్ని కసిరి, "అబ్బబ్బ! వీళ్ళు మొండి మనుషులండీ . .పట్టుకుంటే వదలరు.. .." అన్నాను ఇహ మీకు తప్పదు కానీండి అన్నట్లు చూస్తూ, "మా అమ్మకూ ఇలాంటివంటే మహా నమ్మకం......" అన్నాను నా కక్కడ నమ్మకం లేనట్లు!

బామ్మగారు ఏమనుకుందో ఏమో రెండు దోసిళ్ళ బియ్యం చాటలో పోసి, దాని ముందు కూచుంది ఓ మాటు నెత్తిమీది కొంగు సవరించుకుని ఆ అమ్మి కళ్ళు మూసుకు ధ్యానం చెయ్యడం ఎదురుగ్గా శ్రద్ధా భక్తులతో కూచున్న బామ్మగార్ని చూస్తే నాకు నవ్వాగలేదు.

"జయమ్మ! దేవతను ధానిస్తుంటే నవ్వుతవేటమ్మా . ." సోదమ్మి కోపగించుకుంది.

"తప్పమ్మా, నవ్వకూడదు. ఆ ధ్యానమే వాళ్ళకు వాక్కు నిస్తుంది" అంటూ బామ్మగారు నాకు హిత బోధ చేసింది ఇదీ మంచి ఎఫెక్టే ఇచ్చింది లెమ్మనుకుంటూ తలవంచుకు బియ్యం ఏరడం మొదలెట్టాను సగం నవ్వాపుకోడానికి, సగం నాకే మీ పట్టనట్టుండటానికీ. .... "పెద్ద పులి పుటక తల్లే. ..సేతికెముకలేదు మాటకు తిరుగులేదు పెట్టి పుట్టిన తల్లివోయమ్మ......" ఇలా చెప్పుకు పోతోంది.

(ఇంకా ఉంది)



"హోర్తి పిడుగుల్లారా!!!..

"జ్యోతి"

(గత సంచిక తరువాయి)

ఓమాటు బొమ్మగారి ముఖ కవళికలను పరిశీలించాను. ఆవిడ మొఖంలో సంతోషపు చాయలు కన్పించాయి. గురికుదిరింది లెమ్మని నా పని నేను చూసుకుంటున్నాను. సోదమ్మి గతమంతా ఏకరువు పెడుతోంది. బామ్మగారు ఓమాటు నా కళ్ళల్లోకి చూసింది తృప్తిగా. భేష్! అనుకున్నాను మనసులో......

"ఇంతకూ ఇప్పుడు తలపెట్టిన కార్యం నిర్విఘ్నంగా జరుగుతుందా?......" అడిగింది బామ్మగారు.

ఎరుకలసాని అరనిముషం కళ్ళుమూసి ధ్యానం చేసి గతుక్కుమన్నట్టు మొహం పెట్టి భయ సంకోచాలతో బామ్మగారివైపు చూసింది.

"అయ్యో! అనుమానం దేనికి? ఉన్న దున్నట్టు చెప్పు" ధైర్యం చెబుతూ ఆదుర్దాతో దగ్గరగా జరిగి కూచుంది బామ్మగారు. "ఓయమ్మ మనవరాలి పెళ్ళిమాటడుగుతుండవ్ ..... అయినవారిలోనే పేగు సమ్మందమున్నచోట యిచ్చుకోవాలనుకుంటుండవ్. నీవనుకున్నది జ రి గి తీ రు ద్ది. కానీ....." అంటూ ఆపేసరికి బామ్మగారికి కంగారు ఎక్కువయింది. తొందర చెయ్యడం మొదలెట్టింది. ఇక విధి లేనట్టూ "జయమ్మ! మీ కోడలు నీల్లోసుకోనుండంగా పొద్దుటేళ, పాలకుండకు చుట్టేసుకున్న తాచుపామును చంపిండు మీ యబ్బాయి.... అది జాతి సర్పం తల్లే.......తాళిగట్టిన ఏడాదిలోగా అమ్మాయి పసుపు కుంకుమ సెరిగిపోతుంది. సర్పదోషానికి తిరుగుండదు.......తగిరి తీరుతుందమ్మ........ఇంక నేనేం చెప్ప?......." అంటూ కఱ్ఱ పుల్లను గంపలోకి విసిరి మహా బాధపడుతున్నట్లుగా ఉసూరుమంది ఆ అమ్మి.

"ఆ!!" అంది బామ్మగారు గుడ్లప్పగించి నోరు తెరిచి ఆ అమ్మిని చూస్తూ. ఐదు నిమిషాల వరకూ అలాగే అచేతన శిలా ప్రతిమలా ఉన్న ఆవిడను చూస్తే నాకు నిజంగానే గాభరా వేసింది. ఆ తత్తరపాటులో "ఏయ్! అమ్మి! నిజం చెప్తున్నావా? అబద్ధమా?........." కాస్త విసురుగా అడిగాను. అయినా—నా తెలివి తక్కువ కాకపోతే 'నేను అబద్ధమే చెప్తున్నానని ఎవరన్నా' అంటారా చెప్పండీ? ఎరుకలసాని ఒక్క మాటు బుస్సున లేచింది. "ఏడ దొరికినవు తల్లి! ఎరుకలసాని మాటకే తిరుగు సెబుతుండవ్....... లేంది సెప్పడానికి నాకేటి బట్టింది?.........నా వాక్కులో లోపాల్లుంటె మరి ఈ గంప ముడితే ఒట్టే!...... ఆ! ఆ!........" అంటూ విసురున గంపెత్తి చంకన బెట్టుకుంది.

హోసి దీని దుంపతెగ!! గంప ముట్టుకునల్లా ప్రమాణం చేస్తోంది చూడండీ అన్నట్టూ ఆశ్చర్యం ఆరుపాళ్ళు అమాయకత్వం నాలుగు పాళ్ళూ కలబోసి చూపు చూశాను బామ్మగారివైపు. ఆవిడ మరీ నీరసపడిపోయినట్టు కన్పించింది. అప్పుడే ఒడినిండా మొల్ల మొగ్గలతో వచ్చిన మా రాధ గేటు తీస్తున్న అమ్మిని చూసి "అక్కయ్యా! ఈ అమ్మిని ఎక్కడో చూసినట్లుంది గదే!" అంది మహా తెలివి తేటలు పండిపోయినట్లు. ఆపళంగా చెంప చెళ్ళుమనిపించాలనుకొన్నా. ఆ కోపం దిగమింగి "నీ మొహం ఇవ్వాళ ఈ పేటకొస్తే నిన్న మన పేట కొచ్చుండగూడదూ?......." అని సర్దేశాను. ఎందుకేనా మంచిదని బామ్మగార్ని గమనించాను. ఆవిడ విన్నదిగాని ఏమీ పట్టించుకునే స్థితిలో లేదు. దీన్నిక్కడినుండి తరిమేస్తే మంచిదని "ఇంక మొగ్గల్లేవా?" అన్నాను. "ఉన్నాయి" అంటూ మళ్ళీ పరుగెత్తింది రాధ.

బామ్మగారి పరిస్థితి వర్ణనాతీతం. ప్రవాహంలో తన వారినీ, ఆస్తినీ పోగొట్టుకుని కట్టుగుడ్డలతో విలిచిన వరద బాధితునిలా కూచుంది. ఆ కళ్ళల్లో వెనుకటి దర్పంలేదు. మనిషిలో ఆ ఠీవి లేదు. మాటలో ఆ గంభీరతలేదు. ఆ కళ్ళు చెరువులయినయి. ఆవిడ కూలిన ఇల్లులా గోడకి చేరబడిపోయింది. మాటే పెకిలి రాకుండా ఉంది. పాపం! పెద్దపులిలాంటి బామ్మగారు పిల్లికూన అయిపోవడం చూసి నా హృదయం ద్రవించింది. ఇంట్లో తిని ఇంటి వాసాలు లెక్క పెట్టినట్టు ఆవిడ చేతి మజ్జిగ త్రాగి.......ఛీ!ఛీ! మనుమడూ, మనుమరాలూ కాపురం చేస్తుంటే చూడాలని ఎంత ముచ్చట పడ్డదో పెద్ద ప్రాణం!..... "పోనిస్తురూ బామ్మగారూ. వాళ్ళేదో చెప్తుంటారు అంతేగాని.......వాటికేంటిలెండి........" అని నాలిక కర్రుచుకున్నారు. ఇంకో క్షణమైతే నా నోటినుంచి నిజం వచ్చేసేదే సుమండీ. ఇంతా చేసి సిద్ధాన్నంలో మట్టి పోసినట్టు. ఈ జాలికి వేళా పాళా తెలీదు అని నన్ను నేనే గట్టిగా కోప్పడుకుని (మనసులో లెండి) పైకి "అయినా—ఏ పుట్టలో ఏ పాముందోనని పూర్తిగా కొట్టెయ్యడాని క్కూడా లేదండీ. వెనక మా పిన్ని విషయంలో అచ్చులాగే జరిగిందని అమ్మ చెబుతుండేది (మా అమ్మకు చెల్లెళ్ళే లేరు. ప్రాణ విత్త మాన భంగమందు బొంకితే అఘము ఉండదు అని వెనకటికో మహానుభావుడు లైసెన్సు ఇచ్చేశాడుగా)" దిగులుగా అన్నాను.

బామ్మగారు ఓమాటు కళ్ళెత్తి "అదేనమ్మా అందులోనూ చిట్టెమ్మ దారం పట్టుకు కొండకు పాకింది. ఆ ఒక్క నలుసూ దాని ప్రాణం! చూస్తూ చూస్తూ ఎట్లాగమ్మా?......" బావిలోంచి వచ్చినట్లున్నయి ఆవిడ మాటలు.

"అబ్బే ఎట్లా చేస్తారండీ! అనుమానం పెనుభూతం. పెళ్ళంటే నూరేళ్ళ పంట అంటారు" అన్నానేగాని ఇంకో ఆలోచన పోయింది. కొంపదీసి ఈవిడ లక్ష్మికి పెళ్ళి మానేస్తే కుర్రకారు ఆలోచనలు దూరంపోవు......అనుకుంటుండగా

బామ్మగారు గబుక్కున నా చేతులు పట్టుకుని "అమ్మాయ్! ఈ మాట లక్ష్మితో అనబోకు. పెళ్ళే చేసుకోనని మొండి కెత్తుతుంది" అంటూ బ్రతిమాలింది.

వెదుకబోయిన తీగ కాలికి తగిలింది! "నాకు తెలీదా బామ్మగారూ? పోనీ—దగ్గరలో మరో సంబంధం లేదాండి?" అన్నాను.

"లేకేం? వాళ్ళ మామయ్య కొడుకే ఉన్నాడు" ఆలోచిస్తూ బామ్మగారు అనేసరికి రొట్టె విరిగి నేతిలోనే పడిందని ధైర్యంగా ఊపిరి తీసుకున్నాను. "లక్ష్మి ఇంకా రాలేదు. చీకటి పడితే అమ్మ కోప్పడుతుంది. ఇకనే వస్తానండి. లక్ష్మికి ఓ మాటు మా ఇంటికి రమ్మన్నానని చెప్పండి!" అంటూ లేచాను. "అమ్మాయి, ఎక్కడా నోరు జారకమ్మా" మళ్ళీ హెచ్చరించింది. "అయ్యో! అలా గనుకోకండి. దైవ సాక్షిగా నేనూ లక్ష్మికి మేలే కోరుతాను" అని ఆవిడకు భరోసా ఇచ్చాను.

మా వాకిట్లో అడుగు పెడ్తుండగానే అమ్మ "నీకోసం శశికళ వచ్చి మేడమీదుందే" అంటూ చెప్పింది. చెప్పులైనా విప్పుకుండా పరుగెత్తి "అబ్బా! బలేగా నటించావే!" సంతోషంకొద్దీ తన చెయ్యి గట్టిగా నొక్కేశాను.

"ఏమి యాక్షనో పోవే......ఇవ్వాల్టితో జీవితం ఆఖరనుకున్నా......."

"వేనకు వేలు ప్రేక్షకులను మెప్పించ గలిగిన కళా సరస్వతికి ఒక్క మనిషి ముందు నటించడం ఏం కష్టమే?.......పెద్ద కబుర్లుగానీ......"

"ఆ విషయం వేరు కమలా. నటిస్తున్నట్లు తెలుసునన్న విషయం మనకు కొంత గుండె నిబ్బరాన్నిస్తుంది. ఇదలా కాదే......"

"సర్లేగాని—ఇంతకూ అంత లేట్ చేశావేం?"

"అమ్మా నువ్విచ్చిన అడ్రసు కనుక్కునేసరికి పెద్దలు కన్పడ్డారు!"

"ఇంటి గుర్తులు చెప్పానుగాదే?....."

"నీ గుర్తులు నమ్ముకుంటే కుక్కతోక బట్టి గోదావరీదినట్లే. ఆ పట్టాభిపురంలో 'బి' క్లాస్ ఇళ్ళు అన్నీ ఒక్క మాదిరిలేనా!......ప్రతి ఇంటా మందార, గులాబీ పూల చెట్లుండే. నువు చెప్పిన గుర్తుల ప్రకారం ఓ ఇంటి గేటు అలా తీశానో లేదో అల్సేషియన్ కుక్క భోయ్‌మనడంతో మన స్పీడో మీటరు నలభయి దాటింది. పేరు బల్ల లేని ఇల్లుగా మరో గేటు తీశాను. వాకిట్లో ఎవరెవరో ఉన్నారు. "వచ్చారా" అనుకుని పిలుస్తున్నా విన్పించుకోకుండా వచ్చేస్తుంటే బయట కల్లా వచ్చి పిల్చుకెళ్ళారు......ముచ్చటలు పోశాయి. ఇంత నాస్తికురాల్ని ఈ గండం గడిస్తే శనివారం ఓ కొబ్బరికాయ కొడ్తానని దేవుడికి మొక్కుకున్నాను. ఇక ఏం చెయ్యటానికీ తోచక తైరు కొట్టాను చూడూ......ఆవిడ పెరుగ్గారెలా ఉబ్బిపోయి పాత రవిక గూడ బహుమతిచ్చింది ఇదుగో చూడు. అవాకులూ, చవాకులూ నాలుగూ వాగి బయట పడేసరికి 'గాస్ ఛాంబర్' లోంచి బ్రతికి బయట పడ్డట్టయిందనుకో మన పని......"

ఈ చెప్పింది వింటే నాకు జాలేసింది. ఆప్యాయంగా తల నిమురుతూ "ఒక ప్రాణం కాపాడి పుణ్యం నీకేనే......" అన్నాను.

* * *

పచ్చటి తోరణాలతో పెళ్ళి పందిరి కళకళలాడుతోంది. మా అమ్మ పెద్ద బెనారసు పట్టుచీర కట్టుకుని హడావిడిగా తిరుగుతున్నాను. సాయంత్రం లగ్నం. కానీ బామ్మగారు మా ఇంటికొచ్చి "మా లక్ష్మికి తల్లా? తోడా?.......కాస్త అమ్మాయిని ప్రొద్దున్నే పంపితిరా కన్య ముత్తయిదువ కాస్త వచ్చిన వాళ్ళకు బొట్టైనా పెడుతుంది. దానికి తోబుట్టువులా" అని అడిగింది. అమ్మ 'సరే'నని చెల్లిని తోడిచ్చి పంపింది. లక్ష్మి తరఫు బంధువులు కొద్దిమందే వచ్చారు.

వరపూజఅయి ఇంటి కొచ్చి లక్ష్మి దగ్గరకు వెళ్తున్నాను. ఇంతలో హడావుడిగా అరుణవచ్చి నన్ను డాబా మీదికి లాక్కెళ్ళింది. "కొంప మునిగిందే......" అది ఆయాసంగా కూలబడుతూ. "ఏం జరిగిందే?......" నాకు కంగారెక్కువయింది

"ఏముంది? అంతా బూడిదలో పోసిన పన్నీరైంది. 'లక్ష్మికి ఏదో దోషం ఉంది. ఏడాది తిరిగే లోగా వైధవ్యం వస్తుంద'ని ఎవరో చెప్పారుట చస్తే నా కొడుక్కి ఈ పిల్లను చేసుకోనంటూ మూటా ముల్లె సర్దుతోంది మాపిన్ని!"

నా పై ప్రాణాలు పైనే పోయాయి. కింద కూలబడ్డాము. చివరికి "మీ గోపీ ఏమంటున్నాడు?" అని అడిగాను.

"ఇవన్నీ మూఢ నమ్మకాలు. ఏమీ జరగదంటూ అన్నయ్య ఎంత నచ్చచెప్పినా పిన్ని వినదే? చూస్తూ చూస్తూ చెట్టంత కొడుకును పోగొట్టుకుంటానా అంటూ ఏడుపు. కాదంటే ఏమయ్యో గొయ్యో చూసుకుంటాను అని పట్టుబట్టింది. బాబాయి, అమ్మ, నాన్న ఎవ్వరూ ఏమీ అనలేక పోతున్నారే. నువ్వే త్వరగా ఏదో ఉపాయం ఆలోచించు. ఈలోగా కొంచెంసేపు బయల్దేరకుండా ఆపుతాను నేవెళ్ళి" అంటూ తను వెళ్ళిపోయింది.

నిముషంలో ఇల్లంతా గుప్పుమంది. నేను అక్కడే కూచుని ఆలోచిస్తున్నాను. ఇది సింగమ్మగారి పనే. ఇందాక వరపూజ కొచ్చినావిడ మాతో తిరిగి రాలేదు. పాలుకాచి త్రాగబోతూ ఒలకపోసినట్టయింది. ఏం చెయ్యాల్రా భగవాన్! అని మెదడు సానపెడ్తున్నాను. మనసు గజిబిజిగా ఉంటే ఆలోచనలే తట్టవ్!......

"కమలా! మీ అందరికీ గుడ్‌బై......" లక్ష్మి కంపిత స్వరం విని వెనుదిరిగాను. లక్ష్మి ముఖం కందగడ్డలా ఉంది. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. "అదేమిటే!......" ఆశ్చర్యంగా అడిగాను. "అవునే కోరిన వరుడు, పీటలమీద పెళ్ళి తప్పిపోయ్యాక ఏ ముఖం పెట్టుకు బ్రతకాలే?.......రైలు క్రింద తల పెడితే ఐదు నిముషాలు పట్టదు ఈ పాడు బ్రతుకు అంతమవడానికి" లక్ష్మి మాటలు అసలే మెదడుతో కుస్తీ పట్లు పడ్తున్నానేమో అరికాలి మంట నెత్తికెక్కించినయి. "పిచ్చి పిచ్చిగా వాగావంటే పోలీసుల్ని పిలుస్తాను. ఐ. పి. సి. త్రీనాట్ వైన్ క్రింద జైల్లో మూస్తారు. తిక్కతిన్నగా కుదురుతుంది" అన్నాను.

"హుం! జైలు గోడలు మనుషుల్ని బంధించగలవుగానీ, మనసుల్ని బంధించగలవుటే?"

"మాచెర్ల రైలు వచ్చే వేళయింది. ఏమాత్రం చస్తావో చూస్తాను పద. ఇలా వాగుతుందు బామ్మగార్ని పిల్చుకొస్తా. కాళ్ళూ చేతులూ కట్టి పారేస్తారు" విసుగ్గా అన్నాడు.

"అవేం మాటలే?....." అంటున్న లక్ష్మి బిక్కముఖం చూసి జాలేసింది. "కాకపోతే ఏంటి లక్ష్మి? ...... కష్ట మొచ్చినప్పుడు తప్పుకునే ఉపాయం ఆలోచించాలిగాని చచ్చి ఏం సాధిస్తావ్? ఇక్కడేమో ఏం చేద్దామా అని తల బద్దలు కొట్టుకుంటుంటే ఒక్క క్షణం ఆలోచించుకోనీకపోతివి. అమ్మాత్రం నమ్మకం లేదా?......అన్నట్లు దగ్గర్లో ఎక్కడైనా ఫోనుందా?......"

ఏమనుకుందో ఏమో లక్ష్మి "మనింటికి మూడిళ్ళ కవతల ఇంట్లో ఉంది" అని చెప్పింది.

నేను ఫోన్ చేసి వచ్చేసరికి దిగువ హాల్లో దిగాలుపడి నిల్చున్నది బామ్మగారు. పక్కనే సింగమ్మగారు నిలబడి, "పోనీవే. పొయ్యేవాళ్ళను బ్రతిమాలే దేమిటి? ఇది కాకపోతే దీని తాతలాంటి సంబంధం మరోటి.......అంతగా దొరక్కపోతే మన పిల్ల మనకు బరువా? మనింట్లోనే ఉంటుంది......" అంటూ నూరి పోస్తున్నది.

ఆవిడమీద ఒళ్ళు మండిపోయింది. కాస్త హెచ్చు స్థాయిలో "అదేంటండీ? ఫలానా తులసమ్మగారి మనుమరాలికి పీటల మీద పెళ్ళి తప్పిపోయిందంటే ఆ నావోషి ఆవిడకా? మీకా? ఇంత దాకా ఆవిడ్ని వేలెత్తి చూపించిన వాళ్ళు లేరు. అసలు పీటలమీద పెళ్ళి. పైగా మేనమామ కొడుకే తిరిగి పొయ్యారంటే వేరే సంబంధం ఎలా కుదురుతుందండీ?.......మీరే చెప్పండి బామ్మగారూ! పెళ్ళి చెయ్యకుండా మీరున్నన్నాళ్ళు పువ్వుల్లో పెట్టి చూసుకుంటారు. ఆనక దాని గతి?.... అయినా ఆడ పెళ్ళివారం ఆ మూడు ముళ్ళూ పడేదాకా అణగి మణిగే ఉండాలి......రండి బామ్మగారు మీ ముందు వాళ్ళు నోరే ఎత్తరు" అంటూ పెద్ద ఆరిందాలా ముందు నేనే దోవ తీశాను. వంటే పిల్లలా వెంట బయల్దేరింది బామ్మగారు.

"చిన్నదైనా సభ మెచ్చే మాట చెప్పింది" ఓ పెద్ద ముత్తయిదువ వెనుకనుండి మెచ్చుకుంటోంది.

దుఃఖం అనేది ఎంతటి ధీరుల్ని గూడ బోల్తా కొట్టిస్తుంది. పాపం బామ్మగారు పెళ్ళి కొడుకు తల్లి కాళ్ళా వేళ్ళాపడి బ్రతిమాలుతోంది. ఆవిడ మాత్రం పట్టిన పట్టు విడవటం లేదు. పక్కనే ఉన్న నేను "తండ్రి తర్వాత తండ్రంతటి వాడు మేనమామ. తల్లిలేని పిల్లను మీరే ఇలా రచ్చకెక్కిస్తే దాని బ్రతుకేం కావాలో ఆలోచించండి" అన్నాను.

"నువ్వూ అట్లా అంటావేం కమలా? ఇలాంటి విషయాల్లో ఏ తల్లి మాత్రం ఒప్పుకుటుందా? చెప్పు" సూటిగా ప్రశ్నించింది అరూ వాళ్ళ పిన్ని.

"మీకున్న అనుభవంలో నాకేపాటి చెప్పండి. మీకు చెప్పతగ్గదాన్ని కాదు—అయినా గిట్టనివాళ్ళు లక్ష కల్పిస్తారు. అన్నింటినీ పట్టించుకుంటే ఎలాగండీ. లక్ష్మిది దివ్యమైన జాతకం. అంతగా మీ కనుమానం ఉంటే మంచి జ్యోతిష్కుడ్ని పిలిపించకోండి. అనుమాన నివృత్తి అవుతుంది. ఎలాగ వ్యవధి ఉందిగా......" నచ్చ చెప్పి చూశాను.

"ఏ దోషమూ లేకపోతే మేనత్త కొడుకివ్వాలని ముహూర్తాలు కూడ పెట్టుకోబోయిన వాళ్ళు ఎందుకు మానుకున్నట్టు? దీనికేం జవాబిస్తావ్?...' అంటూ ఎదురు సవాలు వేసింది.

34 వ పేజీ చూడండి

ఏం జవాబు చెప్పను? "ఇక్కడ నలుగురూ పోగవుతున్నారు. అట్టా పెళ్ళి పందిట్లో మాట్లా డుకోవచ్చు రాండి'' అంటూ నెమ్మదిగా నేనూ అరూ వాళ్ళను పందింట్లోకి తెచ్చా.

మాటలు సాగుతూనే ఉన్నయి. వియ్యపురాలి చేతులు పట్టుకు "ఇవి చేతులుకావు కాళ్ళను కోమ్మా. పెద్దదాన్ని నా పరువు నిలుప''మని

"హోరి పిడుగుల్లారా!!!

27 వ పేజీ తరువాయి

(బతిమాలుతున్న బామ్మగారు "జయమ్మ! మనుమ రాలి పెళ్ళి సేత్తున్డవ్. నా కంత పప్పన్నం ఎయ్య వేంటి?'' అనే మాటలు విని ఉలిక్కిపడి పక్కకు చూసింది. ఇంకేముంది? వెనుకటి పొదమ్మిని చూడగానే బామ్మగారి దుఃఖమంతా కోపంగా రూపాంతరంపొంది దానిమీదికి మళ్ళింది. "ఛీ! ఫో! నీ మూలానే ఇంతా వచ్చింది. ఫో! ముందవతలికి'' అంటూ గుడ్లురిమి భీకరంగా చూసింది బామ్మ గారు. ముఖం ఎఱ్ఱబడ్డది.

"ఏటమ్మ గుప్పెడన్నం పెట్టమంటే అంత కసురుకుంటావ్?'' నిర్లక్ష్యంగా అడిగేసరికి బామ్మ

జె&యన్ కోటింగ్స్‌ను అమ్మేది నాణ్యతే



పారిశ్రామిక సంస్థలకు

అసంఖ్యాకమైన వన్నెలు .... అత్యంత నమ్మకం .... అశేష సాధన సంపత్తి— ఈ మూడు మాటలు పారిశ్రామిక సంస్థలకు జె & యన్ సర్వీసును ముక్తసరిగా వివరించగలవు. వన్నెలు సకలవిధాల సమగ్రమైనవి. యంత్రాల పూతలకు, లోహపు పూతలకు మొదలుకొని, కొయ్య సామగ్రికి పూతలు పూయడానికి, ఫ్యాక్టరీ భవనాలకు వెలుపల రంగులు వేయడానికి — అన్నిచోట్ల అన్ని పనులకు పనికివచ్చేవి కలవు. నాణ్యతకే ముఖ్యంగా ప్రాధాన్యమివ్వడం జె & యన్ వారి సూత్రం కనుక వారు తయారుచేసే రంగులు అత్యంత నమ్మకమైనవి. అశేష సాధన సంపత్తి కలిగి వున్నందున ప్రత్యేక పరిస్థితులకు అవసరమైన రంగులను తయారుచేయడం జె & యన్ వారికి అత్యంత సులభమైనది. కాగా ఇవి అన్నీ పారిశ్రామిక సంస్థల వినియోగానికి ఎనలేని అవకాశాలు కల్పించినవి.

అనుభవం : బెర్గర్, జెన్సన్ & నికల్సన్ అంతర్జాతీయ సంస్థ సాధించిన సాంకేతిక పరిజ్ఞానంతో ఇండియాలో 40 సంవత్సరాలుగా గడించిన అనుభవం కలిగివున్నవి.

సాధన సంపత్తి : అత్యుత్తమమైన ముడి పదార్థాలతో, అత్యధునాతనమైన యంత్ర పరికరాలపై అనుపమ సాంకేతిక పరిజ్ఞానంతో ఇవి ఉత్పత్తి చేయబడుతున్నవి.

నాణ్యతపై అజ్మాయిషీ : పొలుపొచ్చని అత్యున్నత ప్రమాణాలు, ఎడతెరిపిలేని పరిశోధన, అనుక్షణం పరీక్షలు వున్నందున సాటిలేని అలంకారపు పూతలుగా ఇవి కొనియాడబడుతున్నవి.

సర్వీసు : దేశం నలుమూలలా డీలర్లు జె & యన్ కోటింగ్స్‌లోని అన్ని రకాల రంగులను సర్వదా నిల్వలో వుంచుతారు. దీనికితోడు రంగులను గురించి సాంకేతిక ప్రవీణులు సర్వదా సముచిత సలహాలు ఇవ్వగలరు.

BJN PAINT GROUP

మీ సమీపంలోగల డీలర్‌ను కలుసుకోండి :

జెన్సన్ & నికల్సన్ (ఇండియా) లిమిటెడ్

హెడ్ ఆఫీసు : 2, ఫెయిర్లీ ప్లేస్, కలకత్తా-1

JEN/188TEL

గారు ఉగ్రురాలయింది. "పోతావా! మెడబెట్టి గెంటమంటావా?......" అంటూ చెయ్యెత్తింది.

"ఏందమ్మో ఎవరనుకుంటున్నవ్? మాటలు సరిగా రానీ....." అంటు గంపనేలకేసి కొట్టి, కొంగు దించి, కొప్పు విదిల్చి నిల్చింది శశి.

"ఇదేంటమ్మా శశికళ! ఈ వేషం ఏమిటి?.... ఏమిటిదంతా?......" అరుణా వాళ్ళ పిన్ని విస్తుబోయింది. ఎంత ఉగ్రంగా ఉందో అంత ఖంగు తిన్న బామ్మగారు "దీన్ని నువ్వెరుగుదువా?" అంది ఆశ్చర్యంగా చూస్తూ.

"ఆయ్యో నే నెరక్కేమండీ? మా ఇంటికి వస్తూనే ఉంటుంది. అరుణా వాళ్ళ స్నేహితురాలు"

పందిట్లో నిశ్శబ్దం అలుముకుంది. అందరి చూపులూ అక్కడే కేంద్రీకరించినయి. మా శశి ధైర్యంగా బామ్మగారిముందు నిల్చి "దీని కంతా నేనే కారణమండీ. మీరు ఏ శిక్ష విధించినా అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాను" అంది చాలా సౌమ్యంగా. గబుక్కున నేనూ అరు దానికి చెరో ప్రక్కనా నిలబడి "బామ్మగారూ! ఒకటి రెండు ముద్దాయిలం మేము. ముందు మమ్మల్ని శిక్షించి తర్వాత దాన్నేమన్నా అనండి" అన్నాం.

బామ్మగారికి ఏమీ అర్థం కాక, "ఏమిట్రా ఇదంతా?" అన్నది అయోమయంగా చూస్తూ.

ఈమధ్య ఏర్పడ్డ చనువును పురస్కరించుకొని నేనే ధైర్యంగా "అసలు విషయం బామ్మగారూ లక్ష్మీ గోపీ ఒకర్నొకరు ప్రాణంగా ప్రేమించుకున్నారు. గోపీనితప్ప పెళ్ళి చేసుకోనని లక్ష్మీ చెప్పింది. మీరు మీ మనమడి కివ్వాలనుకోగానే తను ప్రాణ త్యాగమైనా చేస్తానుగాని గోపీనితప్ప ఇంకెవ్వరినీ పెళ్ళి చేసుకోనని ఖచ్చితంగా చెప్పేసింది. లక్ష్మిమీదున్న అభిమానంకొద్దీ ఈ పెళ్ళి ఎలాగైనా తప్పించాలని శశిచేత సోదమ్మి వేషం వేయించి ఈ నాటకం ఆడాము. అంతేగాని దాని జాతకంగాని, ఏవీ మాకు తెలియవు. లక్ష్మీ ప్రాణం కాపాడడానికే ఇదంతా చేశాం. మా తప్పుకు మమ్మల్ని శిక్షించండి. మీ ఇష్టం వచ్చిన వాళ్ళకు మీ పిల్ల నిచ్చుకోండి" అని నేను చెబుతున్నంతలో ఆడుకుంటున్న మా చెల్లివచ్చి "అక్కయ్యా! ఎక్కడో చూసినట్లుందని ఆనాడే నే ననలేదుటే" అంది డి. డబ్ల్యు. నెం. 1 గా.

"ఎవరో ఫ్రెండ్‌ని తమాషా చెయ్యాలని అంతా వేషం వేసింది ఇందుకటే?" ఆ పేటలోనే ఉంటున్న శశి వాళ్ళ చుట్టాలావిడ శశిని అడిగింది డి. డబ్ల్యు. నెం. 2 గా.

"ఈ బొందిలో ప్రాణం ఉండగా గోపీ బావను తప్ప మరెవ్వరినీ చేసుకోను" తలుపుచాటునుండి అనేసింది లక్ష్మి నిర్భయంగా.

"అయితే లక్ష్మితో పెళ్ళవుతుంది. లేదా నేనూ యావజ్జీవితం బ్రహ్మచారిగానే ఉండిపోదలచుకున్నాను" అని తన నిశ్చయాన్ని తెలియజేశాడు తాపీగా తలొంచుకు కుర్చీలో కూర్చున్న పెళ్ళికొడుకు గోపీనాథ్.

"హారి పిడుగుల్లారా!!!" కళ్ళు ఇంతవిచేసి గుండ్రంగా త్రిప్పుతూ ముక్కు మీద వేలేసుకుంది బామ్మగారు. ముడతలుబడ్డ ఆ ముఖంలో మొదట ఆశ్చర్యం ఆ తర్వాత దాన్ని తరిమేసి చిన్న మందహాసం చోటు చేసుకున్నవి. "సరే కానీండి. ఇంత దూరం వచ్చాక అందరం అక్షింతలు వేద్దాం" అన్నది నలుగుర్నీ చూస్తూ సంతృప్తిగా.

"తథాస్తు!!" అన్నారు పందిట్లో పెద్దలంతా.

పెళ్ళి పెద్దలం మేము ముగ్గురమేనని వేరే చెప్పాలా?.... ★



Aiyars-VS. 256 TL